

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 249 | ఎడిటర్ : బరిగెల శివ | శనివారం, 08, ఆగస్టు 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# విష ప్రయోగాలు.. వింత ప్రచారాలు




మనుషులను దేవునితో పోలుస్తున్నారు

దేశ నాశనానికి కారకులు !

దేవుని సొమ్మును
దొంగిలించడమే కాకుండా దబాయిస్తున్నారు

కాలాన్ని కర్మ సిద్ధాంతం పసిగడుతుంది
మనుషులు మర్చిపోతున్నారు

మనిషి దేవుడైతే దైవత్వపు క్రియలు ఉండాలిగా

మతాలను రెచ్చగొడుతూ బ్రతకడం
బరితెగించిన తనమే

దోపిడిదారుల మీడియాలలో దొంగ ప్రచారాలు

విష ప్రచారాలను
వేగిరపడుతూ ప్రచారం చేస్తున్నారు

విద్యార్థుల ఉసురుపోసుకున్నది కేంద్రం కాదా

జాతీయ ఎన్నికల కమిషన్
మూల్యం చెల్లించుకోక తప్పదు

న్యాయస్థానాల్లో న్యాయం కన్నా అన్యాయమే
ఎక్కువగా చలామణి అవుతుంది

డాక్టర్ బరిగెల శివ

**దేశ రాజకీయాలు, మత విశ్వాసాలు, రాజ్యాంగ వ్యవస్థపై తీవ్ర విమర్శలు చేస్తూ డాక్టర్ బరిగెల శివ సంచలన వ్యాఖ్యలు చేశారు. దేశ నాయకులను దేవుళ్లతో సమానంగా చిత్రీకరించడం, మతాలను రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించడం సరికాదని ఆయన అన్నారు. దేశ సంపద, దేవాలయాల ఆస్తులు, ప్రజల హక్కుల పరిరక్షణలో పాలకులు జవాబుదారీతనంతో వ్యవహరించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు, యువత చేపడుతున్న ఉద్యమాలను అణచివేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. జాతీయ ఎన్నికల కమిషన్, న్యాయ వ్యవస్థలు రాజ్యాంగ విలువలకు లోబడి స్వతంత్రంగా పనిచేయాలని ఆయన పేర్కొన్నారు. విష ప్రచారాలు, మత విద్వేషాలు, అవినీతికి స్వస్తి పలికి దేశ పురోగతి, రాజ్యాంగ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని డాక్టర్ బరిగెల శివ పిలుపునిచ్చారు.**

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

దేశ నాయకులు దేవుళ్ళతో సమానంగా పోల్చుకోవడం బలుపెక్కినతనంగా భావించాలని డాక్టర్ బరిగెల శివ హెచ్చరించారు. మీడియా సంస్థలను స్థాపించుకుని జోరుగా సొంత ప్రచారాలను చేసుకుంటున్నారని తీవ్రంగా మండిపడ్డారు. దేశాన్ని అన్ని విధాల నష్టాల్లోనికి నెట్టేసి దేవుళ్లతో సమానంగా ప్రచారం చేసుకోవడం మూర్ఖత్వం అన్నారు. దేశ భవిష్యత్తును దేశ సంపదను దేశ పురోగతిని పట్టుమని పదిమంది చేతిలో పెట్టి దేశ అభివృద్ధిలో దూసుకుపోతున్నామంటూ సొంత మీడియాలో అక్రమంగా ప్రచారం చేసుకోవడం తీరని నేరం అన్నారు. దేశంలో 90 శాతం సోషల్ మీడియా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేయడం కేంద్ర ప్రభుత్వ పెద్దలు కేంద్ర మంత్రులు బిజెపి పాలిత ప్రాంత ముఖ్యమంత్రులు తట్టుకోలేకపోతున్నారని అన్నారు. 12 సంవత్సరాలుగా దేశ ప్రజలను బూరడి కొట్టించి దేశ సంపదను దోచుకోవడమే కాకుండా వేల కోట్ల రూపాయలు లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ కాంట్రాక్టుల రూపంలో దేశ ఆర్థిక వ్యవస్థను అధోగతి పాలు చేశారని మండిపడ్డారు. రాజకీయాలు వేరు మతాలు వేరు దేవుళ్లపై ప్రజల విశ్వాసం వేరు అనే నినాదాలను పూర్తిగా అణిచివేసి కేంద్ర ప్రభుత్వ పెద్దలను దేవుళ్ళుగా నమ్మాలనే దరిద్రపు ఆలోచనలను దేశ ప్రజలపై రుద్దడం విష ప్రచారం లాంటిది అన్నారు. 2014లో మొదటగా హిందూ ధర్మాన్ని అభివృద్ధి చేయాలని ప్రచారాలు కొనసాగించి 2018 నాటికి ఇతర మతాలపై దాడులు చేస్తూ భారత రాజ్యాంగాన్ని మార్చేసి దేశాన్ని మొత్తాన్ని బిజెపి గుప్పిట్లో పెట్టుకోవాలని ఎంతైతే కుట్రలు చేశారు దేశ ప్రజలు వాటి ప్రతిఫలాలను ఉద్యమరూపాల్లో రెట్టింపు సంఖ్యలో తిరిగి చెల్లిస్తున్నారని గుర్తు చేశారు. 2023లో ఎన్నికల సమయంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ భారత రాజ్యాంగ పితామహుడు భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పాదాభివందనం చేస్తూ తన కంఠంలో ప్రాణం ఉండగా భారత రాజ్యాంగాన్ని మార్చే ప్రసక్తే లేదంటూ దేశ ప్రజలను నమ్మించి భారత రాజ్యాంగంపై రహస్య

- మిగతా 2లో..






డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్



## వర్షాల కోసం తెలంగాణ ప్రభుత్వం వరుణయాగం.. ముహూర్తం ఫిక్స్

**ఆగస్టు 10న నాగార్జునసాగర్‌లో వరుణయాగం**

**యాగం నిర్వహించనున్న యాదగిరిగుట్ట ఆలయ వేద పండితులు, అర్చకులు**

**పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొననున్న రేవంత్ రెడ్డి**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి నదులు, జలాశయాలు జలకళ సంతరించుకోవాలని, పంటలు బాగా పండాలని ఆకాంక్షిస్తూ తెలంగాణ ప్రభుత్వం వరుణ యాగం నిర్వహించాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలో ఆగస్టు 10వ తేదీన ఉమ్మడి నల్గొండ జిల్లా నాగార్జునసాగర్‌లోని విజయ విహార్ ప్రాంగణంలో ఈ యాగం వైభవంగా జరగనుంది. ఎల్ నినో ప్రభావం నుంచి విముక్తి కలిగి, కృష్ణా-గోదావరి నదులతో పాటు రైతాంగం సుభిక్షంగా ఉండాలనే ప్రత్యేక సంకల్పంతో ఈ మహా క్రతువును చేపడుతున్నారు. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి చెందిన వేద పండితులు, అర్చకులతో పాటు మొత్తం 108 మంది రుత్విక్కులు 11 హోమకుండాలలో ఈ యాగాన్ని నిర్వహించనున్నారు. యాగ పూర్ణాహుతి కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యక్షంగా పాల్గొననున్నారు. రాష్ట్ర శ్రేయస్సును కాంక్షిస్తూ ఈ మహా వరుణ యాగాన్ని నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారని యాదగిరిగుట్ట దేవస్థానం పాలక మండలి చైర్మన్ తెలిపారు.



## సీఎం రేవంత్‌కు కేటీఆర్ బహిరంగ లేఖ!

**జాతీయ చేనేత దినోత్సవం వేళ రేవంత్‌కు కేటీఆర్ లేఖ**

**నేతన్న బీమా, నేతన్నకు చేయూత వంటి కార్యక్రమాలను ఆపేశారని మండిపాటు**

**రద్దు చేసిన సంక్షేమ పథకాలను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

జాతీయ చేనేత దినోత్సవం వేళ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో వేలాది చేనేత కుటుంబాలకు ఆర్థిక ధీమానిచ్చిన 'నేతన్న బీమా', 'నేతన్నకు చేయూత' వంటి గొప్ప పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసి నేతన్నలను కోలుకోలేని దెబ్బతీసిందని తన లేఖలో ఆయన మండిపడ్డారు. బతుకమ్మ చీరలు, స్కూల్ యూనిఫారాల తయారీ ఆర్డర్లను పక్కనబెట్టి, కమీషన్ల కోసం ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతున్నారని విమర్శించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ హామీ ఇచ్చిన రూ. 18 వేల ఆర్థిక సాయం, రూ. లక్ష వ్యక్తిగత రుణమాఫీ, 5 శాతం జీఎస్టీ రీయింబర్స్‌మెంట్ హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కేటీఆర్ దుయ్యబట్టారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బోర్డులను రద్దు చేసి, జీఎస్టీ విధించి దెబ్బతీస్తే.. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న పథకాలను నిలిపివేసి నేతన్నలను మోసం చేసిందని ఆరోపించారు. ప్రభుత్వం ఇప్పటికైనా కక్షపూరిత వైఖరి వీడి, రద్దు చేసిన పథకాలను తక్షణమే పునరుద్ధరించి నేతన్న కుటుంబాలకు అండగా నిలవాలని ఆయన డిమాండ్ చేశారు.



# చేనేత కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**చేనేత వస్త్రాల కొనుగోలుతో నేతన్నలకు భరోసా**
**వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**



**హన్మకొండ, 7 ఆగస్టు 2026 (జై భీమ్ న్యూస్)**

చేనేత కార్మికుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి నేతన్నలకు అండగా నిలవాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత అనేది కేవలం ఒక వృత్తి మాత్రమే కాదని, భారతీయ సంస్కృతి, సంప్రదాయం, కళాత్మక నైపుణ్యానికి ప్రతీక అని అన్నారు. తెలంగాణలో చేనేత రంగానికి విశిష్ట చరిత్ర ఉందని, ముఖ్యంగా వరంగల్ ప్రాంతం దేశవ్యాప్తంగా చేనేత కళకు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిందని పేర్కొన్నారు. చేనేత ఉత్పత్తులకు మార్కెట్ విస్తరణ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, వినూత్న డిజైన్లు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. ముడి సరుకు, రుణ సౌకర్యాలు, బీమా, సంక్షేమ పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. చేనేత కార్మికుల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా చేనేత రంగాభివృద్ధికి సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించాలని సూచించారు. జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఎన్. రవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేనేత రంగానికి ప్రాధాన్యం ఇస్తోందని, చేనేత సంక్షేమానికి సంబంధించిన డీపీఆర్‌ను సిద్ధం చేసి అందించాలని చేనేత సంఘాల ప్రతినిధులను కోరారు. ఈ సందర్భంగా జిల్లాలోని 774 మంది లబ్ధిదారులకు చేనేత భరోసా పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.24 లక్షల ఆర్థిక సహాయ చెక్కును ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఇన్‌చార్జి కలెక్టర్ ఎన్. రవి పంపిణీ చేశారు. అనంతరం చేనేత కార్మికులను ఘనంగా సన్మానించడంతో పాటు, చేనేతపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చేనేత వస్త్రాల విక్రయ స్టాల్‌ను ఎమ్మెల్యే సందర్శించి చేనేత చీరను కొనుగోలు చేశారు. అనంతరం చేనేత రంగ పరిరక్షణ, చేనేత కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో చేనేత, జౌళి శాఖ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ జయరాజ్, అసిస్టెంట్ డైరెక్టర్ విజయలక్ష్మి, చేనేత సంఘాల ప్రతినిధులు, చేనేత కార్మికులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 15 నుంచి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

## పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి: హనుమకొండ జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఎన్. రవి



**హన్మకొండ, 7 ఆగస్టు 2026 (జై భీమ్ న్యూస్)**

జిల్లాలో ఈ నెల 15వ తేదీ నుంచి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ప్రారంభం కానుందని హనుమకొండ జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఎన్. రవి తెలిపారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా పౌరసరఫరాల శాఖ కార్యాలయానికి చేరుకున్న స్మార్ట్ రేషన్ కార్డులను ఇన్‌చార్జి కలెక్టర్ పరిశీలించారు. అనంతరం జిల్లాలో కార్డుల పంపిణీకి చేపట్టాల్సిన ఏర్పాట్లపై పౌరసరఫరాల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం జిల్లాలోని 14 మండలాలకు మొత్తం 2,56,838 స్మార్ట్ రేషన్ కార్డులు అందాయి. మండలాల వారీగా ఆత్మకూరు -- 11,641, భీమదేవరపల్లి -- 15,783, దామెర -- 9,264, ధర్మసాగర్ -- 17,069, ఎల్కతుర్తి -- 14,055, హనుమకొండ -- 44,283, హసన్‌పర్తి -- 26,220, ఐనవోలు -- 15,389, కమలాపూర్ -- 22,095, కాజీపేట -- 30,959, నడికూడ -- 11,658, పరకాల -- 14,714, శాయంపేట -- 14,884, వేలేరు -- 8,824 కార్డులు పంపిణీకి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి కలెక్టర్ ఎన్. రవి మాట్లాడుతూ, స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని ముందస్తు ప్రణాళికతో పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి రేషన్ దుకాణం పరిధిలోని అర్హులైన లబ్ధిదారులకు కార్డులు సులభంగా, పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పంపిణీ ప్రక్రియను సమన్వయం చేసేందుకు ప్రతి మండలానికి నోడల్ అధికారులను నియమించనున్నట్లు వెల్లడించారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి మహేందర్, పౌరసరఫరాల శాఖ డీటీలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# విషపు ప్రయోగాలు....వింత ప్రచారాలు

మొదటి పేజీ తరువాయి

కుట్రలను కొనసాగిస్తూనే ఆర్ఎస్ఎస్ అధ్యక్షుడు మోహన్ భగవత్ రూపంలో దేశాన్ని పాడు చేస్తున్నాడని తీవ్రంగా హెచ్చరించారు.విష ప్రచారాలకు మత ప్రచారాలకు మారుపేరుగా మారిన రాజకీయాలు భారత రాజ్యాంగానికి పూర్తి విరుద్ధమని దానిని జాతీయ ఎన్నికల కమిషన్ ఏ చట్టం ప్రకారం అంగీకరిస్తుందో అంతుచిక్కడం లేదన్నారు.వింత ప్రచారాలను విషపు ప్రయోగాలుగా కొనసాగించడం బిజెపికి మాత్రమే చెల్లుబాటు అవుతుందని అందులో భాగంగానే దేశ ప్రజల మనుగడను పూర్తిగా నాశనం చేయడంలో మాత్రం ఆరితేరిపోతుందని గుర్తు చేశారు.జంతర్ మంతర్ ప్రాంతంలో 34 రోజులపాటు ఉద్యమాలు కొనసాగించి వాళ్ళ హక్కులను సాధించుకున్న విద్యార్థి మేధావులను జన్ జీ ఉద్యమకారులపై విపరీతంగా కక్షలు కట్టి కేసులపాలు చేస్తూ దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తీవ్రంగా హెచ్చరించారు.నీట్ పరీక్ష రాసిన విద్యార్థులు మాత్రమే ఉద్యమాల్లో పాల్గొనాలని మిగతా వాళ్లంతా ఇతర దేశస్థులంటూ కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ప్రచారం చేయడం బహు సిగ్గుకరమన్నారు.అదే సందర్భంలో నీట్ పరీక్ష పత్రం లీక్ చేయడం ఇతర దేశస్తులపనేనంటూ ప్రచారాలు చేసినా ఆశ్చర్య పోవలసిన పనిలేదంటూ హెచ్చరించారు,ఆపరేషన్ కగార్ పేరు మీద వందల సంఖ్యలో బూటకపు ఎన్కౌంటర్లు చేసినప్పుడు దేశ ప్రజల ఉనికి ఎటు పోయింది అంటూ సూటిగా ప్రశ్నించారు.న్యాయస్థానాలను లోకాయుక్త స్థానాలను మానవ హక్కుల కమిషన్లను,మారు మాట మాట్లాడనివ్వకుండా అనుమానం వచ్చిన ప్రతి వ్యక్తిని అకారణంగా కాల్చి చంపిన రోజులను దేశ ప్రజలు మర్చిపోలేకపోతున్నారన్నారు. 80 సంవత్సరాల భారతదేశ చరిత్రలో ఇంత కఠినమైన రోజులను దేశ ప్రజలు ఎప్పుడూ అనుభవించలేదన్నారు.110 కోట్లకు చేరిన పేదరిక సంఖ్య దేశ అభివృద్ధి లాగా భావిస్తే దేశాన్ని పాలిస్తున్నది దైవ స్వభావం కలిగిన వాళ్ళా రాక్షస స్వభావం కలిగిన వాళ్ళా దేశ ప్రజలు తెలుసుకోవాలన్నారు. మేధావులను అసమర్థులుగా.... చదువురాని వాళ్లను సంపన్న మేధావులుగా ప్రచారం చేసుకునే దుర్మార్గపు బ్రతుకులు బ్రతుకుతున్న అసమర్థులు దేశాన్ని వదిలి వెళ్లిపోవాలని హెచ్చరించారు.ఇతర దేశస్తులపై ఆధారపడుతూ వేలకోట్ల రూపాయలు, లక్షల కోట్ల రూపాయలు వ్యాపారాల రూపంలో దండుకోవడమే కాకుండా దేశ సంపదను ఆర్థిక వాటాల రూపంలో  ఆర్జిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు.

**దేవుళ్ళ ఆస్తులు స్వాహా..**

ఏ రాష్ట్రంలోనైనా దొంగతనం చేసిన వ్యక్తులను పోలీస్ చట్టాల ప్రకారం దొంగలుగా ముద్రలు వేస్తూ ప్రాంతీయ దొంగలుగా రాష్ట్రస్థాయి దొంగలుగా జాతీయస్థాయి దొంగలుగా అంతర్జాతీయ దొంగలుగా పరిగణిస్తూ వాళ్ల వాళ్ల నేరాలను బట్టి దొంగల స్థాయిని




నిర్ధారించడం వాళ్లపై పోలీస్ అధికారులు కఠినాతి కఠినమైన చర్యలు తీసుకోవడం పోలీస్ చట్టంలో భాగంగా చూడగలమని అదేవిధంగా దేవుళ్ళ సొమ్మును దొంగిలిస్తూ, దేశ ప్రజల ఓట్లను దొంగిలిస్తూ ,దేశంలోని  విద్యాసంస్థలను దొంగదారిలో నడిపిస్తూ, క్రూడాయిల్ సంస్థలను దొంగిలిస్తూ,ప్రధానమంత్రి రిలీఫ్ ఫండ్స్ ను పక్కదారి పట్టిస్తూ ఈ విధంగా 12 సంవత్సరాలుగా దేశాన్ని దోపిడి రాజ్యాంగ మార్చారని పేర్కొన్నారు.అయోధ్య రామ మందిరంలో జరిగిన భారీ దొంగతనం భారీ కుంభకోణం బంగారు ఆభరణాలను మొదలుకొని నగదు సొమ్మును మొదలుకొని ఆలయాన్ని వ్యక్తిగతానికి వాడుకుంటూ ఆలయ సొమ్మును స్వాహా చేయడం దేశ ప్రధాని నరేంద్ర మోడీ గొప్పతనంలో ప్రధానమైనదిగా భావిస్తున్నట్లు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మాటలు తెలియజేస్తున్నట్లుగా దేశ ప్రజలు లోతైన అనుమానాలను వ్యక్తం చేస్తున్నారన్నారు.దేవుని సొమ్మును దొంగిలించిన వ్యక్తులపై ట్రస్ట్ సభ్యులపై దేశ ప్రజలు తీవ్ర స్థాయిలో విమర్శలు కురిపిస్తుంటే యోగి మాత్రం అయోధ్య రామ మందిరంలో ఆలయ అభివృద్ధి కొరకు నిధులు దానం చేసిన వాళ్లు మాత్రమే మాట్లాడాలని బహిరంగ సభలో మాట్లాడడం ఎంతటి బరితెగింపుతనమో దేశ ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు.కేవలం అయోధ్య రామ మందిరంలోనే కాకుండా ముస్లిం మతాలకు చెందిన మందిరాలలో,క్రైస్తవులకు చెందిన దేవాలయాలలో ఏ విధమైన ఆర్థిక దోపిడీ జరిగిన వాటిని సహించేది లేదని హెచ్చరించారు.దేవుళ్ళ పేరు చెప్పుకొని మతాలను ప్రచారం చేయడం భారత రాజ్యాంగం కల్పించిన హక్కుగా భావిస్తున్నప్పటికీ దేవుళ్ళ పేరు మీద డబ్బుల వసూళ్లకు పాల్పడుతూ నిధుల సమీకరణలో అవినీతిని దొంగతనాలను ప్రోత్సహించడం, ప్రేరేపించడం దైవభక్తి ఎలా అవుతుందంటూ సూటిగా నిలదీశారు.కొన్ని రాష్ట్రాల్లో భక్తుల పైశాచికం ఉహాకందని స్థాయిలో పెరిగిపోయిందని హెచ్చరించారు.దేశం ఇంతలా నాశనం అయిపోతున్న కల్లారా చూస్తున్న దైవ భక్తులు దేవుని సొమ్మును దొంగిలింప చేసి రాజకీయ ఎన్నికలకు వాడుకున్న వ్యక్తులను దేవుళ్ళుగా ప్రచారం చేస్తూ కొనియాడుతుండడం దేశ దరిద్రంలో చిట్టచివరి ఘట్టం లాంటిదన్నారు.ఏ రాష్ట్రంలో చూసిన యువత తిరుగుబాటు పెరిగిపోయిందని దేశం యువతదేనంటూ మరొక్కసారి చాటిచెప్పిన ఉద్యమకారుల మీద కారు కూతలుకూస్తున్న దగుల్బాజీ గాల్లు విషపు ప్రచారాలను వేగవంతంగా ప్రచారం చేస్తున్నారన్నారన్నారు.దైవ భక్తులకు దేవుని మీద భక్తుకన్నా దొంగతనాలకు పాల్పడిన వ్యక్తులపై అధికారులపై నాయకులపై దైవభక్తిని కనపరచడం ఎంతటి బరితెగింపు తనమో దేశ ప్రజలు గమనించాలన్నారు.కేంద్ర మంత్రులకు అన్ని రాష్ట్రాల నాయకులు ఇప్పటికి వంగి వంగి దండాలు పెట్టడం మానకొండంటూ హెచ్చరించారు.ప్రజలు ఇంతలా చిదరించుకుంటున్న ప్రజాస్వామ్యం ఇంతలా వ్యతిరేకిస్తున్న స్వార్థపు స్వభావం కలిగిన రాజకీయ నాయకులపై పొగడ్తలు మాత్రం తగ్గడం లేదని ఇకనైనా సిగ్గు తెచ్చుకొని దేశ పురోగతిని కాపాడండి పిలుపునిచ్చారు.స్వయంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీపై తన సొంత నియోజకవర్గంలోనే వేల సంఖ్యలో లక్షణ సంఖ్యలో ప్రజలు రోడ్లపైకి వచ్చి నిరసన ఉద్యమాలు చేయడం మొదలుపెట్టారని అట్టి నిరసన సెగలు దేశవ్యాప్తంగా దేశ ప్రజలను ప్రభావితులను చేస్తున్నాయని గుర్తు చేశారు.దేవుళ్ళ సొమ్ములను దేవుళ్ళ ఆస్తులను దేవాలయ భూములను స్వాహా చేస్తున్న పెద్ద మనుషులంతా సమాజంలో పలుకుబడి కలిగిన వాళ్లేనని వాళ్లకు చట్టాలు, న్యాయస్థానాలు, ప్రభుత్వాలు, అంటే పెద్దగా పట్టింపు లేకుండా పోతుందని హెచ్చరించారు.దేశం ఇంతలా దరిద్రపు స్థితిలోనికి నెట్టి వేయబడడానికి ప్రధాన కారణం జాతీయ ఎన్నికల కమిషనేనని కేంద్ర ప్రభుత్వ నాయకులందరూ జాతీయ ఎన్నికల కమిషన్ను అండగా, సహాయంగా పెట్టుకొని దేశ ప్రజల్ని తీవ్ర స్థాయిలో మోసం చేస్తున్నారని జాతీయ ఎన్నికల కమిషన్ రానున్న రోజుల్లో అంతకు రెట్టింపు మూల్యం చెల్లించుకోక తప్పదంటూ హెచ్చరించారు.దేశ ప్రజలకు సహాయంగా అండగాను నిలవాల్సిన న్యాయస్థానాలు రాజకీయ నాయకులకు ప్రజాప్రతినిధులకు కేంద్ర మంత్రులకు అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు సహాయ సేవకులుగా మార్పు చెందుతున్నాయని దాని పర్యావ స్థానం దేశాన్ని అంతరింపజేసేలా చేస్తుందన్న సంగతిని ఎవరు మర్చిపోకూడదన్నారు.భారత రాజ్యాంగ విలువలకు లోబడి పని చేయాల్సిన న్యాయస్థానాలు, జాతీయ ఎన్నికల కమిషన్ 2023 సంవత్సరం నుండి నేటి వరకు దేశంలో జరిగిన ప్రతి భయంకరమైన సంఘటన వెనుక న్యాయానికి బదులు అన్యాయాన్ని బలోపేతం చేస్తున్నాయన్న సంగతిని దేశ ప్రజలు గమనించాకే స్వయంగా సుప్రీంకోర్టు న్యాయమూర్తిపై దేశ విదేశాల్లో తిరుగుబాటును కొనసాగించారని గుర్తు చేశారు.విద్యార్థులపై కేసులు కట్టే ప్రభుత్వాలు దేశ చరిత్రలో హీనమైపోక తప్పదు అంటూ హెచ్చరించారు.దేశాన్ని దోచుకోవడం అద్భుతమైన కళగా భావిస్తున్న నేతలు, అధికారులు ప్రజాప్రతినిధులు వ్యాపారస్తులు కాలక్రమేనా కర్మ సిద్ధాంతాన్ని అనుభవించక తప్పదంటూ హెచ్చరించారు.

# ఆరోగ్యశ్రీ సాధన దినోత్సవం ఘనంగా నిర్వహణ





**ఎమ్మార్పీఎస్ ఉద్యమ ఫలితమే ఆరోగ్యశ్రీ పథకం: పద్మశ్రీ మందకృష్ణ మాదిగ**

**హన్మకొండ, 7 ఆగస్టు 2026(జై భీమ్ న్యూస్)**

కాకతీయ యూనివర్సిటీ ఫార్మసీ కళాశాల సెమినార్ హాల్లో ఆరోగ్యశ్రీ సాధన దినోత్సవ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొచ్చు తిరుపతి మాదిగ సమన్వయంలో, కేయూ అధ్యక్షుడు కుమ్మరి శ్రీనాథ్ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2004 ఆగస్టు 7న గుండెజబ్బులతో బాధపడుతున్న చిన్నారులకు ఉచిత శస్త్రచికిత్సలు, పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలనే లక్ష్యంతో ఎమ్మార్పీఎస్ చేపట్టిన ఉద్యమ ఫలితంగానే ఆరోగ్యశ్రీ పథకం ఆవిర్భవించిందని పేర్కొన్నారు. ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల్లో లక్షలాది నిరుపేదలకు ఆరోగ్యశ్రీ పథకం సంజీవనిలా మారిందని అన్నారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని స్ఫూర్తిగా తీసుకొని కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య బీమా పథకాన్ని అమలు చేస్తోందని ఆయన తెలిపారు. కులం, మతం కంటే మానవత్వమే ముఖ్యమనే భావనతో మూడు దశాబ్దాలుగా సామాజిక, మానవతా ఉద్యమాలు చేపట్టి ప్రజలకు సంక్షేమ, ఆరోగ్య ఫలాలు అందించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. కులరహిత సమాజ నిర్మాణం, ఆర్థిక సమానత్వం, అన్ని వర్గాలకు రాజకీయ భాగస్వామ్యం కల్పించే దిశగా భవిష్యత్‌లో తీసుకునే నిర్ణయాలకు సమాజమంతా మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఫార్మసీ కళాశాల ఆచార్యులు ప్రొఫెసర్ గాదే సమ్మయ్య మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నిరుపేదల కోసం మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఫీజు



రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ వంటి రెండు చారిత్రాత్మక ఉద్యమాలు జరిగాయని తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ వల్ల వేలాది మంది పేద విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం పొందగా, ఆరోగ్యశ్రీ ద్వారా ఆర్థికంగా వెనుకబడిన ప్రజలు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ఉచితంగా పొందుతున్నారని పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, గౌతమ బుద్ధుని ఆశయాలను ఆదర్శంగా తీసుకొని మందకృష్ణ మాదిగ ఉద్యమాలు సాగించారని కొనియాడారు. అనంతరం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కాకతీయ యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ కర్నాటి ప్రతాప్ రెడ్డిని పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జానపురెడ్డి కృష్ణవేణి, హాస్టల్ డైరెక్టర్ డా. పోడేటి శ్రీనివాస్, అంబేద్కర్ స్టడీస్ సెంటర్ జాయింట్ డైరెక్టర్ డా. పుల్లా శ్రీనివాస్, డా. సంకినేని వెంకట్, ఎంఎస్ఎఫ్ సీనియర్ నాయకులు మంద భాస్కర్ మాదిగ, డా. వడ్డేపల్లి మధుకర్ మాదిగ, డా. లింగయ్య, డా. కొత్తపల్లి నాగేశ్వర్ రావు, డా. వడ్డేపల్లి మోహన్, డా. రవీందర్, డా. వంగల సుధాకర్, బొక్క మొగిలి, రవికుమార్, అడ్డూరి గణేష్ మాదిగ, భాషిపాక తరుణ్, శిరీష, మౌనిక, సరిత, శిల్ప, కావ్యశ్రీ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగను ఘనంగా సన్మానించారు.

# రూ.40 వేల 'నకిలీ రసీదు' కలకలం!

**కాశీబుగ్గ సర్కిల్‌లో బిల్ కలెక్టర్‌పై తీవ్ర ఆరోపణలు**
**పన్ను చెల్లించినా జీడబ్ల్యూఎంసీ రికార్డుల్లో కనిపించని చెల్లింపు**
**ప్రజావాణిలో కమిషనర్‌కు బాధితుల ఫిర్యాదు**

**వరంగల్, 7 ఆగస్టు 2026 (జై భీమ్ న్యూస్)**

గ్రేటర్ వరంగల్ మహానగర పాలక సంస్థ (జీడబ్ల్యూఎంసీ) కాశీబుగ్గ సర్కిల్‌లో ఇంటి పన్ను వసూళ్లకు సంబంధించి ఓ బిల్ కలెక్టర్‌పై తీవ్ర ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. ఇంటి పన్ను చెల్లింపు పేరుతో ఓ వ్యక్తి నుంచి రూ.40 వేల నగదు తీసుకుని, పన్ను చెల్లించినట్లు రసీదు ఇచ్చారని బాధితులు ఆరోపిస్తున్నారు. అయితే జీడబ్ల్యూఎంసీ రికార్డుల్లో ఆ మొత్తం చెల్లింపు నమోదు కాలేదని గుర్తించడంతో వ్యవహారం వెలుగులోకి వచ్చినట్లు వారు చెబుతున్నారు.

**రూ.40 వేలు తీసుకుని.. రసీదు ఇచ్చారంటూ ఆరోపణ**

కాశీబుగ్గ సర్కిల్ పరిధిలోని ఓ నివాసి ఇంటి పన్ను చెల్లించేందుకు సంబంధిత బిల్ కలెక్టర్‌ను సంప్రదించినట్లు సమాచారం. ఈ క్రమంలో రూ.40 వేల నగదు తీసుకున్న బిల్ కలెక్టర్.. పన్ను చెల్లించినట్లు రసీదు అందజేశారని బాధితులు ఆరోపిస్తున్నారు. అనంతరం పన్ను చెల్లింపు వివరాలను జీడబ్ల్యూఎంసీ అధికారిక రికార్డుల్లో పరిశీలించగా, తాము చెల్లించినట్లు చెప్పిన రూ.40 వేల మొత్తం నమోదు కాలేదని గుర్తించినట్లు బాధితులు పేర్కొంటున్నారు. దీంతో తాము మోసపోయామని గ్రహించి అధికారులను ఆశ్రయించినట్లు తెలిపారు.

**ఒక్క బాధితుడేనా.. మరెంతమంది?**

ఈ వ్యవహారం ఒక్క ఫిర్యాదుతోనే ముగిసిపోయే విషయం కాదని స్థానికులు ఆరోపిస్తున్నారు. సదరు బిల్ కలెక్టర్‌పై గతంలోనూ పలువురు ఫిర్యాదులు చేసినట్లు సర్కిల్ పరిధిలో చర్చ జరుగుతోంది. కొత్త అసెస్‌మెంట్, ఇంటి నంబర్ కేటాయింపు, పన్ను సంబంధిత పనుల కోసం అదనపు నగదు డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి అధికారికంగా విచారణ పూర్తయితేనే వాస్తవాలు తేలాల్సి ఉంది.




**'అధికారుల అండ' ఉందా?**

బిల్ కలెక్టర్‌పై పలువురు ఫిర్యాదులు చేస్తున్నప్పటికీ ఇప్పటివరకు కఠిన చర్యలు తీసుకోకపోవడానికి సర్కిల్‌లోని ఓ సీనియర్ అధికారి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అండదండలు ఉన్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తమపై వచ్చిన ఆరోపణలకు సంబంధించి సంబంధిత అధికారులు కూడా తమ వివరణ ఇవ్వాల్సి ఉంది. విచారణ పూర్తయిన తర్వాతే ఆరోపణల్లో వాస్తవమెంత, అవాస్తవమెంత అనేది స్పష్టమయ్యే అవకాశం ఉంది.

**ప్రజావాణిలో కమిషనర్‌కు ఫిర్యాదు**

ఈ వ్యవహారంపై బాధితులు సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జీడబ్ల్యూఎంసీ కమిషనర్‌ను నేరుగా కలిసి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఫిర్యాదును స్వీకరించిన కమిషనర్.. వ్యవహారానికి సంబంధించిన పూర్వాపరాలను పరిశీలించి పూర్తి నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. ప్రస్తుతం విచారణ కొనసాగుతున్నట్లు సమాచారం. విచారణ నివేదికలో ఏ అంశాలు వెలుగులోకి వస్తాయన్నది ఆసక్తికరంగా మారింది. రికార్డుల్లో చెల్లింపు లేకపోతే డబ్బు ఎక్కడికి వెళ్లింది?. ఈ వ్యవహారంలో ప్రధానంగా తేలాల్సిన ప్రశ్నలు ఇవే.. రూ.40 వేల నగదు తీసుకున్నారా? రసీదు అధికారికంగా జారీ చేశారా? జీడబ్ల్యూఎంసీ రికార్డుల్లో చెల్లింపు ఎందుకు నమోదు కాలేదు? ఇలాంటి ఘటనల్లో మరెంతమంది బాధితులు ఉన్నారు? బిల్ కలెక్టర్‌కు ఎవరైనా అధికారుల సహకారం ఉందా? ఈ ప్రశ్నలకు సమగ్ర విచారణతోనే సమాధానాలు లభించనున్నాయి.

**కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుల డిమాండ్**

ప్రజలకు నేరుగా అందాల్సిన మున్సిపల్ సేవల్లో నగదు లావాదేవీలు, నకిలీ రసీదులు, అనధికార వసూళ్లకు తావులేకుండా జీడబ్ల్యూఎంసీ ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఆరోపణలు నిజమని విచారణలో తేలితే సంబంధిత వ్యక్తులపై శాఖాపరమైన చర్యలతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అదే సమయంలో నిర్దోషులపై ఆరోపణలు రుజువు కాకముందే చర్యలు తీసుకోకుండా నిష్పక్షపాత విచారణ జరపాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. కాశీబుగ్గ సర్కిల్‌లో వెలుగులోకి వచ్చిన ఈ 'రూ.40 వేల రసీదు' వ్యవహారంపై జీడబ్ల్యూఎంసీ విచారణ ఎలాంటి నిజాలను బయటపెడుతుందో వేచి చూడాలి.

# ఎంజీఎంలో వైద్య సిబ్బంది కొరతపై లోక్‌సభలో ఎంపీ కడియం కావ్య ప్రశ్న

**న్యూఢిల్లీ, 7 ఆగస్టు 2026 (జై భీమ్ న్యూస్)**

వరంగల్ ప్రభుత్వ వైద్య కళాశాల, మహాత్మా గాంధీ మెమోరియల్ (ఎంజీఎం) ఆసుపత్రితో పాటు కేంద్ర సహకారంతో నడిచే ప్రభుత్వ వైద్య సంస్థల్లో వైద్యులు, స్పెషలిస్టులు, నర్సింగ్ అధికారులు, పారామెడికల్ సిబ్బంది కొరతపై వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య లోక్‌సభలో ప్రశ్నించారు. ఆయా సంస్థల్లో మంజూరైన పోస్టులు, ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న సిబ్బంది, ఖాళీల వివరాలను వెల్లడించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. గత మూడు సంవత్సరాల్లో ఖాళీల భర్తీ కోసం చేపట్టిన శాశ్వత, కాంట్రాక్టు నియామకాలు, తీసుకున్న చర్యల వివరాలను వెల్లడించాలని ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి ప్రతాప్‌రావు జాధవ్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ఆరోగ్య సేవలు, ప్రభుత్వ ఆసుపత్రుల నిర్వహణ రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోని అంశమని తెలిపారు. జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) కింద రాష్ట్ర ప్రభుత్వాలు పంపే ప్రతిపాదనల మేరకు సాంకేతిక, ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు వెల్లడించారు. వైద్యులు, నర్సింగ్,



పారామెడికల్ సిబ్బంది మంజూరైన పోస్టులు, విధుల్లో ఉన్న సిబ్బంది, ఖాళీల వివరాలు హెల్త్ డైనమిక్స్ ఆఫ్ ఇండియా నివేదికలో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లో వైద్యుల కొరత నివారణకు ప్రత్యేక అలవెన్సులు, ప్రోత్సాహకాలు, కాంట్రాక్టు నియామకాలు, 'యూ కోట్--వీ పే' విధానాన్ని అమలు చేస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ, ఆరోగ్యం రాష్ట్ర అంశమని చెప్పి కేంద్ర ప్రభుత్వం బాధ్యత నుంచి తప్పించుకోవడం సమంజసం కాదన్నారు. ఉత్తర తెలంగాణ ప్రజలకు ప్రధాన వైద్య సేవలు అందిస్తున్న వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో వైద్యులు, స్పెషలిస్టులు, నర్సింగ్, పారామెడికల్ సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని చెప్పారు. దీనివల్ల రోగులు నాణ్యమైన వైద్య సేవలు పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఎంజీఎం వంటి కీలక ప్రభుత్వ వైద్య సంస్థల్లో ఖాళీల భర్తీకి కేంద్రం ప్రత్యేక చొరవ చూపాలని, తెలంగాణకు అవసరమైన అదనపు సహకారం అందించాలని డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణాలతో ముడిపడిన ఆరోగ్య రంగంలో బాధ్యతలను రాష్ట్రాలపైకి నెట్టివేయకుండా కేంద్ర ప్రభుత్వం తన వంతు బాధ్యతను నిర్వర్తించి, వైద్య సిబ్బంది ఖాళీలను యుద్ధప్రాతిపదికన భర్తీ చేయాలని కోరారు.

# బోడగుట్టను ఆదర్శవంతమైన ప్రాంతంగా తీర్చిదిద్దుతాం

**అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**కాజీపేట, 7 ఆగస్టు 2026 (జై భీమ్ న్యూస్)**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని కాజీపేట 47వ డివిజన్ బోడగుట్ట ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నామని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. గ్రామీణ వాతావరణం కలిగిన బోడగుట్టకు పట్టణ స్థాయి మౌలిక సదుపాయాలు కల్పించడం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధికి కొత్త ఒరవడి ప్రారంభమైందని ఎమ్మెల్యే అన్నారు. నియోజకవర్గ సమగ్రాభివృద్ధిని ప్రథమ ప్రాధాన్యంగా తీసుకుని ప్రతి డివిజన్‌లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం కాజీపేట 47వ డివిజన్ బోడగుట్టలో అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రహదారులు, డ్రైనేజీలు, తాగునీటి సౌకర్యం, విద్యుత్ వంటి మౌలిక వసతులను మరింత మెరుగుపరిచి బోడగుట్టను ఆదర్శవంతమైన ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ప్రస్తావించిన సమస్యలపై వెంటనే స్పందించి సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి అవసరమైన అంచనాలను త్వరగా సిద్ధం చేయాలని ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు. రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రతి రూపాయి ప్రజల అభివృద్ధికే ఖర్చు అవుతుందని, నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో అభివృద్ధి పనులు నిరంతరాయంగా కొనసాగుతాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజల సహకారంతో వరంగల్ పశ్చిమను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.





# లక్ష్యంతో చదివితేనే విజయ శిఖరాలు

**కేయూ ఓఎస్డి ఆచార్య వెంకటరామిరెడ్డి**
**కాకతీయ విశ్వవిద్యాలయ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ప్రథమ సంవత్సరం విద్యార్థినులకు ఓరియంటేషన్**






**కేయూ క్యాంపస్, 7 ఆగస్టు 2026 (జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి బీటెక్ ప్రథమ సంవత్సరం ప్రవేశాలు పొందిన విద్యార్థినుల కోసం ఓరియంటేషన్ కార్యక్రమం గురువారం విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె. భిక్షాలు అధ్యక్షత వహించారు. కాకతీయ విశ్వవిద్యాలయ ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ ఆచార్య బి. వెంకట్రామరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "లక్ష్యం లేని విద్యా ప్రస్థానం దారం లేని గాలిపటంలాంటిది" అని అన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని క్రమశిక్షణ, అంకితభావం, దృఢ సంకల్పంతో నిరంతరం శ్రమించాలని సూచించారు. అధ్యాపకుల మార్గదర్శకత్వంతో పాటు కృత్రిమ మేధస్సు (ఏఐ), ఇంటర్నెట్, ఆన్‌లైన్ వీడియో పాఠాలు, డిజిటల్ విద్యా వనరులను సమర్థంగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. సమయ నిర్వహణకు ప్రాధాన్యత ఇచ్చి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగితే లక్ష్యాలను సులభంగా చేరుకోవచ్చన్నారు. ఎన్ఐటీ వరంగల్ మానవీయ, సామాజిక శాస్త్రాల విభాగం కీనోట్ స్పీకర్ డాక్టర్ బి. స్ఫూర్తి విద్యార్థినులను ఉద్దేశించి ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. కళాశాల జీవితం వ్యక్తిత్వ వికాసానికి కీలక దశ అని పేర్కొంటూ ఆత్మవిశ్వాసం, సానుకూల దృక్పథం, సమర్థవంతమైన సంభాషణ నైపుణ్యాలు, జట్టు భావన, విలువలతో కూడిన విద్య జీవిత విజయాలకు బాటలు వేస్తుందని వివరించారు. అపజయాలను విజయానికి మెట్లుగా భావించి ముందుకు సాగాలని సూచించారు. ప్రిన్సిపాల్ ఆచార్య కె. భిక్షాలు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కాకతీయ విశ్వవిద్యాలయం, మహిళా ఇంజనీరింగ్ కళాశాల చరిత్ర, విద్యా ప్రమాణాలు, ఆధునిక మౌలిక వసతులు, ప్రయోగశాలలు, గ్రంథాలయం, డిజిటల్ సౌకర్యాలు, అధ్యాపకుల నైపుణ్యం, పరిశోధనా అవకాశాలు, అకడమిక్, సహపాఠ్య కార్యక్రమాలపై సమగ్ర అవగాహన కల్పించారు. విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం, నైతిక విలువలు, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. కార్యక్రమ కన్వీనర్ ఎస్. సాహితి కళాశాల విద్యా విధానం, విద్యార్థుల బాధ్యతలు, అకడమిక్ నియమ నిబంధనలపై వివరించారు. సహ కన్వీనర్ టి. వెంకటేష్ కళాశాల సాధించిన క్యాంపస్ ప్లేస్‌మెంట్లు, జాతీయ, రాష్ట్రస్థాయి క్రీడా విజయాలు, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ కార్యక్రమాలు, సాంకేతిక ఉత్సవాలు, విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమాలను వివరించి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రథమ సంవత్సరం ఇన్‌చార్జి డాక్టర్ శ్రీరామ్ జ్యోత్స్న ఆగస్టు 11 నుంచి 16 వరకు నిర్వహించే ఇండక్షన్ కార్యక్రమం వివరాలను వెల్లడించారు. కళాశాల వాతావరణం, అధ్యాపకులతో పరిచయం, విద్యా విధానం, నైపుణ్యాభివృద్ధి, వ్యక్తిత్వ వికాసం, యోగా, విలువల విద్య, వృత్తి మార్గదర్శకత్వంపై ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల సూపరింటెండెంట్ వీరు నాయక్, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, రూసా ఫెలోస్, పరిశోధన విద్యార్థులు, నూతన విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులు కళాశాల విద్యా వాతావరణం, అధ్యాపకుల మార్గదర్శకత్వం, విశ్వవిద్యాలయం కల్పిస్తున్న అవకాశాలపై సంతృప్తి వ్యక్తం చేస్తూ విద్యాభ్యాసంలో రాణించాలని సంకల్పించారు.

# పాత్ ఫైండర్ హై స్కూల్‌లో ఘనంగా బోనాలు వేడుకలు

**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**



తెలంగాణ ఆధ్యాత్మిక సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను పాత్ ఫైండర్ హై స్కూల్, ఐనవోలులో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమక్షంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని బోనాలు, పోతరాజు వేషధారణ, జానపద నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పండుగ వైభవాన్ని ప్రతిబింబించారు. పాఠశాల ఆవరణను తెలంగాణ సాంప్రదాయ అలంకరణలతో అందంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డా. ఎల్.ఎన్.ఎన్. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, భక్తి, ఐక్యతకు ప్రతీక అని, విద్యార్థులు తమ సంప్రదాయాలను తెలుసుకుని పరిరక్షించుకోవడం ఎంతో అవసరమని అన్నారు. ప్రిన్సిపాల్ ఎం.డి. సుభానుద్దీన్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సాంస్కృతిక అవగాహన, సామాజిక విలువలు పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. విద్యార్థులు అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. పాత్ ఫైండర్ హై స్కూల్, ఐనావోలు నిర్వహించిన ఈ బోనాల వేడుకలు తెలంగాణ సంస్కృతి సౌందర్యాన్ని ప్రతిబింబిస్తూ అందరినీ ఆకట్టుకున్నాయి.

# జనగణన-2027 వివరాల సేకరణను గడువులోగా పూర్తి చేయాలి

**డేటా నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి: రాష్ట్ర జనగణన సంచాలకులు భారతి హోళ్లికేరి**




**వరంగల్, 7 ఆగస్టు 2026 (జై భీమ్ న్యూస్)**

జనగణన--2027 కార్యక్రమంలో భాగంగా జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ తయారీకి అవసరమైన గ్రామ, పట్టణ డైరెక్టరీల వివరాల సేకరణను నిర్ణీత గడువులోగా నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి చేయాలని రాష్ట్ర జనగణన సంచాలకులు భారతి హోళ్లికేరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో ఆమె సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత ప్రభుత్వ రిజిస్ట్రార్ జనరల్, జనగణన కమిషనర్ కార్యాలయం, తెలంగాణ రాష్ట్ర జనగణన సంచాలకుల కార్యాలయం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు ఫీల్డ్ సిబ్బందికి ప్రత్యేక శిక్షణలు నిర్వహించినట్లు తెలిపారు. గ్రామాలు, పట్టణాలకు సంబంధించిన విద్య, ఆరోగ్యం, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, విద్యుత్, రహదారులు, రవాణా, బ్యాంకింగ్, పోస్టల్ సేవలు, వ్యవసాయం, మార్కెటింగ్, సామాజిక--ఆర్థిక మౌలిక వసతులు తదితర అంశాలపై సమగ్ర సమాచారాన్ని సేకరించి జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ వెబ్ పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. నమోదు చేసే ప్రతి సమాచారం ఖచ్చితంగా, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. మొబైల్ యాప్, వెబ్ పోర్టల్, అవసరమైతే భౌతిక షెడ్యూల్ ద్వారా సమాచార సేకరణ చేపడతామని తెలిపారు. యూజర్ ఐడీలు, పాస్‌వర్డ్‌లను గోప్యంగా ఉంచాలని, అధికారిక యాప్, పోర్టల్‌లను మాత్రమే వినియోగించాలని, అధికారిక సమాచారాన్ని సోషల్ మీడియా లేదా వ్యక్తిగత మెసేజింగ్ వేదికల ద్వారా పంచరాదని సూచించారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, రాష్ట్ర జనగణన సంచాలకులు ఇచ్చిన సూచనలను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యారాణి, డీఆర్వో విజయలక్ష్మి, సీపీఓ చంద్రకళ తదితర అధికారులు పాల్గొన్నారు.

# నిరంతర శిక్షణతో కార్యాలయ వ్యవహారాల్లో పూర్తి పట్టు సాధ్యం

**కేయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం**

**హన్మకొండ, 7 ఆగస్టు 2026 (జై భీమ్ టీవీ)**

బోధనేతర ఉద్యోగులు మారుతున్న పరిపాలనా విధానాలు, ప్రభుత్వ ఉత్తర్వులు (జి.ఓలు), కార్యాలయ నిబంధనలపై నిరంతరం అవగాహన పెంపొందించుకుంటేనే రోజువారీ కార్యాలయ వ్యవహారాల్లో పూర్తి పట్టు సాధించగలరని కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో సెంటర్ ఫర్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ ట్రైనింగ్ (సెల్ట్) సంచాలకులు డాక్టర్ ఆర్. మేఘనారావు సారథ్యంలో బోధనేతర ఉద్యోగుల కోసం నిర్వహించిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రిజిస్ట్రార్ మాట్లాడుతూ, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, క్లర్క్-కమ్-టైపిస్టులను పదోన్నతి పరీక్షలకు సిద్ధం చేయడంతో పాటు వారి వృత్తి నైపుణ్యాలను పెంపొందించడమే ఈ శిక్షణ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఉద్యోగుల సామర్థ్యమే కార్యాలయ పనితీరుకు బలమని పేర్కొన్న ఆయన, కింది స్థాయి ఉద్యోగులు సమర్థవంతంగా పనిచేస్తేనే నిర్ణయాలు వేగంగా తీసుకోవడం, వాటిని సమర్థవంతంగా అమలు చేయడం సాధ్యమవుతుందని అన్నారు. రోజువారీ పరిపాలనలో ఆంగ్ల భాషపై పట్టు, కృత్రిమ మేధస్సు (ఏఐ) వినియోగంపై అవగాహన నేటి అవసరమని సూచించారు. సెల్ట్ సంచాలకులు డాక్టర్ ఆర్. మేఘనారావు మాట్లాడుతూ, జూలై 29 నుంచి ఆగస్టు 7 వరకు ప్రతిరోజూ సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు నిర్వహించిన ఈ శిక్షణలో పరీక్షలకు అవసరమైన అంశాలతో పాటు ఉద్యోగుల కార్యనిర్వహణ సామర్థ్యాన్ని పెంపొందించే పలు అంశాలపై శిక్షణ అందించినట్లు తెలిపారు. ఇంగ్లీష్‌లో కాంప్రిహెన్షన్, వర్డ్ బిల్డింగ్, గ్రామర్, మ్యాచింగ్ అంశాలపై ప్రత్యేక సెషన్లు నిర్వహించినట్లు వివరించారు. విశ్వవిద్యాలయ విశ్రాంత డిప్యూటీ రిజిస్ట్రార్ మామిడాల సుధాకర్ విశ్వవిద్యాలయ చట్టాలు, స్టాట్యూట్లు, ఆర్డినెన్సులు, కార్యాలయ విధానాలపై సమగ్ర అవగాహన కల్పించగా, విశ్రాంత జిల్లా ట్రెజరీ అధికారి యాట సత్యనారాయణ తెలంగాణ ఫైనాన్షియల్ కోడ్, పెన్షన్, సెలవు నిబంధనలపై శిక్షణ ఇచ్చారు. ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ ఆచార్య బి. వెంకట్రామరెడ్డి మాట్లాడుతూ, ఉన్నత విద్యలో పెరుగుతున్న పోటీతత్వాన్ని ఎదుర్కోవాలంటే బోధనా సిబ్బందితో పాటు బోధనేతర సిబ్బంది కూడా తమ నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకోవాలని సూచించారు. క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి. మనోహర్ మాట్లాడుతూ, విద్యార్థులు, అధ్యాపకులు, పరిపాలన మధ్య వారధిగా ఉండే బోధనేతర సిబ్బంది బహుముఖ నైపుణ్యాలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు పదోన్నతి పరీక్షలకే పరిమితం కాకుండా నిరంతర ప్రక్రియగా కొనసాగాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ కె. శ్రీనివాస్తో పాటు పలువురు బోధనేతర ఉద్యోగులు పాల్గొన్నారు. భవిష్యత్తులో కూడా ఉద్యోగుల సామర్థ్యాభివృద్ధి, సమర్థవంతమైన విశ్వవిద్యాలయ పరిపాలన కోసం ఇలాంటి శిక్షణ కార్యక్రమాలను కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు.



# అంబేద్కర్ స్టడీస్ సెంటర్‌కు శాశ్వత భవనం నిర్మించాలి



ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి జాయింట్ డైరెక్టర్ డాక్టర్ పుల్లా శ్రీనివాస్ వినతి

**హన్మకొండ, 7 ఆగస్టు 2026 (జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టడీస్ సెంటర్‌కు శాశ్వత భవనం నిర్మాణం కోసం అవసరమైన నిధులను మంజూరు చేయాలని కోరుతూ సెంటర్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ పుల్లా శ్రీనివాస్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని కలిసి శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. త్వరలో కాకతీయ విశ్వవిద్యాలయం గోల్డెన్ జూబ్లీ వేడుకలు జరుపుకోనున్న నేపథ్యంలో, ఆ వేడుకలకు చిరస్మరణీయ గుర్తుగా అంబేద్కర్ స్టడీస్ సెంటర్‌కు శాశ్వత భవనాన్ని నిర్మించాలని వినతిపత్రంలో కోరారు. సుమారు రూ.6 కోట్ల అంచనా వ్యయంతో 15 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో అత్యాధునిక సౌకర్యాలతో భవన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు డాక్టర్ పుల్లా శ్రీనివాస్ తెలిపారు. ప్రతిపాదిత భవనంలో ఆధునిక సెమినార్ హాల్, డిజిటల్ లైబ్రరీ, విశాలమైన తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్, డైరెక్టర్, జాయింట్ డైరెక్టర్ కార్యాలయ గదులు, పరిపాలనా విభాగం, వెయిటింగ్ హాల్‌తో పాటు రిసోర్స్ పర్సన్ల కోసం ప్రత్యేక అతిథి గదులను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఈ ప్రతిపాదనపై సానుకూలంగా స్పందించి, అంబేద్కర్ స్టడీస్ సెంటర్ శాశ్వత భవన నిర్మాణానికి అవసరమైన సహకారం అందించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ప్రతినిధులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# బోనాలతో భక్తి పరవశం


**తెలంగాణ సంస్కృతికి జీవం పోసిన కృష్ణవేణి ఆదిత్య డిజి హై స్కూల్**
**బోనమెత్తిన చిన్నారులు - ఆటపాటలతో అలరించిన విద్యార్థులు**



**హసన్‌పర్తి, 7 ఆగస్టు 2026 (జై భీమ్ టీవీ)**

తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచే బోనాల పండుగను హసన్‌పర్తి మండల కేంద్రంలోని కృష్ణవేణి ఆదిత్య డిజి హై స్కూల్లో అత్యంత వైభవంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణను రంగురంగుల తోరణాలు, పూల అలంకరణలు, ముగ్గులతో సుందరంగా అలంకరించి పండుగ వాతావరణాన్ని సృష్టించారు. సంప్రదాయ దుస్తుల్లో ముస్తాబైన విద్యార్థినులు తలపై బోనాలు ఎత్తుకుని అమ్మవారికి భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించగా, డప్పుల చప్పుళ్లు, జానపద గీతాలు, కోలాటాలు, సాంప్రదాయ నృత్యాలతో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు. పాఠశాల డైరెక్టర్ కట్కూరి రాజిరెడ్డి, మేనేజ్‌మెంట్ సభ్యురాలు రజిత రాణి ఆదేశాల మేరకు, ప్రిన్సిపాల్ స్వప్న పెద్దపల్లి అధ్యక్షతన ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని విద్యార్థులకు పరిచయం చేయడం, భావితరాలకు మన వారసత్వాన్ని అందించాలనే లక్ష్యంతో ప్రతి ఏడాది బోనాల పండుగను ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కట్కూరి రాజిరెడ్డి మాట్లాడుతూ, బోనాల పండుగ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీక అని అన్నారు. విద్యార్థులు నాణ్యమైన విద్యను అభ్యసించడంతో పాటు మన సంప్రదాయాలు, సంస్కృతి, పండుగల విశిష్టతను తెలుసుకుని వాటిని పరిరక్షించే బాధ్యతను స్వీకరించాలని సూచించారు. పాఠశాలల్లో ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత, జాతీయతా భావం పెంపొందుతాయని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ స్వప్న పెద్దపల్లి మాట్లాడుతూ, విద్య అనేది కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా భారతీయ సంస్కృతి, తెలంగాణ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాల పట్ల గౌరవాన్ని పెంపొందించేలా ఉండాలని అన్నారు. బోనాల వంటి పండుగలను విద్యాసంస్థల్లో నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో భక్తి భావం, ఐక్యత, పరస్పర సహకారం, సామాజిక విలువలు, సాంస్కృతిక చైతన్యం పెంపొందుతాయని తెలిపారు. పండుగల వెనుక ఉన్న చారిత్రక, సాంస్కృతిక విశిష్టతను విద్యార్థులకు వివరించి అవగాహన కల్పించినట్లు చెప్పారు. విద్యార్థులు బోనాల ఊరేగింపుతో పాటు తెలంగాణ జానపద నృత్యాలు, కోలాటం, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించి ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నారు. చిన్నారులు సంప్రదాయ దుస్తుల్లో సందడి చేయడంతో పాఠశాల ఆవరణ ఆధ్యాత్మిక, సాంస్కృతిక శోభతో కళకళలాడింది. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చిన్నారుల ప్రదర్శనలను అభినందిస్తూ వారి ప్రతిభను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జ్ఞానేశ్వర్, నీలిమ, జ్యోతి, వసుమతి, లావణ్య, రాధ, కవిత, రమ్య, వర్షిత, లావణ్య (తెలుగు), సిబ్బంది నాగరాజు, రాజు, బషీర్ అహ్మద్, నరేష్, విద్యార్థినులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాల పండుగను విజయవంతం చేశారు.

# విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్‌కు ఘన నివాళులు






**హన్మకొండ, 7 ఆగస్టు 2026 (జై భీమ్ న్యూస్)**

భారత జాతీయ గీతం "జనగణమన" రచయిత, విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ వర్ధంతి సందర్భంగా వారికి సామాజిక శాస్త్రవేత్త, కవి, రచయిత డా. మేడపాటి ఇమ్మానుయేల్ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతీయ సాహిత్యాన్ని విశ్వవ్యాప్తంగా చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి రవీంద్రనాథ్ ఠాగూర్ అని పేర్కొన్నారు. భారతదేశ సౌందర్యానికి అక్షరరూపం ఇచ్చిన మహాకవిగా, దేశ ప్రజలందరికీ "జనగణమన" రూపంలో జాతీయ గీతాన్ని అందించిన మహనీయుడిగా ఆయన చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. భయం లేని మనసు, తలెత్తుకొని జీవించే స్వేచ్ఛా సమాజం కోసం ఠాగూర్ అందించిన ఆలోచనలు నేటికీ ఆదర్శప్రాయంగా నిలుస్తున్నాయని తెలిపారు. 1913లో సాహిత్య రంగంలో నోబెల్ బహుమతి అందుకున్న తొలి ఆసియావాసిగా ఆయన చరిత్ర సృష్టించారని గుర్తుచేశారు. కవితలు, పాటలు, నవలలు, నాటకాలు, వ్యాసాలు వంటి అనేక సాహిత్య ప్రక్రియల్లో విశిష్ట రచనలు చేసిన ఠాగూర్, శాంతినికేతన్‌లో వినూత్న విద్యావిధానాన్ని ప్రవేశపెట్టి విశ్వభారతి విద్యాసంస్థకు పునాది వేశారని పేర్కొన్నారు. "భానుసింహ" అనే కలంపేరుతో కూడా ఆయన రచనలు చేశారని తెలిపారు. భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ ఆశయాలు భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని, ప్రతి భారతీయుడు ఆయన బాటలో నడవాలని డా. మేడపాటి ఇమ్మానుయేల్ పిలుపునిచ్చారు.

# గడువు ముగిసిన మందు ఇవ్వడంపై తండ్రి ఆగ్రహం

**మహబూబాబాద్, 7 ఆగస్టు 2027(జై భీమ్ న్యూస్)**

మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఓ చిన్నారికి గడువు ముగిసిన సిరప్ అందించిన ఘటన కలకలం రేపింది. ఇందిరానగర్ కాలనీకి చెందిన మురళీ తన నాలుగేళ్ల కుమారుడు ఎనోస్ రాజ్‌ను వాంతులు, విరోచనాల సమస్యతో ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. వైద్యులు చిన్నారిని పరీక్షించి రెండు సిరప్‌లు సూచించారు. అందులో ఒక సిరప్‌ను ఆసుపత్రిలోనే అందజేయగా, మరో సిరప్‌ను బయట కొనుగోలు చేయాలని సూచించారు. ఇంటికి వెళ్లిన అనంతరం ఆసుపత్రిలో ఇచ్చిన సిరప్‌ను చిన్నారికి ఇవ్వబోతుండగా, దాని గడువు 2026 జూన్‌లోనే ముగిసినట్లు తండ్రి గుర్తించారు. దీంతో వెంటనే ఆసుపత్రికి చేరుకుని సిబ్బందిని నిలదీయగా ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. "గడువు ముగిసిన మందు ఇస్తే పిల్లాడి ప్రాణానికి ఎవరు బాధ్యత వహిస్తారు?" అంటూ మురళీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు కోరుతున్నారు. కాగా, ఈ ఘటనపై ఆసుపత్రి అధికారుల స్పందన తెలియాల్సి ఉంది.



## భావోద్వేగభరితంగా 'విశ్వనాథ్ & సన్స్' ట్రైలర్ !



తమిళ కథానాయకుడు సూర్య నటిస్తున్న స్ట్రయిట్ తెలుగు చిత్రం 'విశ్వనాథ్ ఽ సన్స్' వెంకీ అట్లూరి దర్శకత్వంలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంస్థలు సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోంది. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. ఆగస్టు 14, 2026న ప్రపంచవ్యాప్తంగా చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ చిత్రం ట్రైలర్‌ను శు క్రవారం (నేడు) విడుదల చేశారు మేకర్స్. ట్రైలర్‌ను గమనిస్తే ఫ్యామిలీ ఎమోషన్స్‌తో రూపొందుతోన్న కుటుంబ కథా చిత్రంగా 'విశ్వనాథ్ ఽ సన్స్' ప్రేక్షకుల ముందుకు రాబోతుందనే విషయాన్ని ట్రైలర్ ద్వారా మేకర్స్ మరోసారి స్పష్టం చేశారు. 'నా బాబు ఒలింపిక్స్‌లో గోల్డ్ మెడల్ కొట్టాలి' అంటూ రాధికా శరత్ కుమార్ డైలాగ్ నుంచి, గెలిచే వరకు ఆగకూడదు.. గెలిచిన తరువాత ఆ గెలుపు గురించి ఎక్కువ మాట్లాడకూడదు అంటూ సూర్య చెప్పే డైలాగ్ వరకు ట్రైలర్ ఆద్యంతం ఎంతో భావోద్వేగభరితంగా అనిపిస్తుంది. 'నీ సీటు చాలా స్ట్రాంగ్', 'ఇప్పుడు ఎందుకు చంద్రముఖిలో జ్యోతికలా బిహేవ్ చేస్తున్నావు' అంటూ కథనాయిక మమితా బైజు సూర్యను టీజ్ చేస్తూ చెప్పే సంభాషణలు ఫన్నీగా అనిపించాయి. ట్రైలర్‌లో ఎమోషన్స్, సెన్సిటివ్ ఎంటర్‌టైన్‌మెంట్, సెంటిమెంట్ ఇలా అన్నీ మిక్స్ చేసి దర్శకుడు సినిమా కథాంశాన్ని ఆడియన్స్‌కు ట్రైలర్ ద్వారా హింట్ ఇచ్చే ప్రయత్నం చేశాడు. నలభై ఏళ్ల వయసులో అంతర్జాతీయ పిస్టల్ షూటర్‌గా సూర్య ఎలా ఎదిగాడు? అనే అంశాన్ని ఈ చిత్రంలో చూపించబోతున్నారు. ట్రైలర్‌తో ఆసక్తి కలిగించి సినిమా గురించి వెయిట్ చేసే విధంగా దర్శకుడు వెంకీ అట్లూరి చేసిన ట్రైలర్ కట్ బాగుంది. జీవీ ప్రకాష్ కుమార్ నేపథ్య సంగీతం ఆహ్లాదంగా అనిపించింది.

## నాగార్జున చేతుల మీదుగా 'పళ్ల బురుసు' ట్రైలర్.. కథలో ఊహించని మలుపు

**ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా 'పళ్ల బురుసు' సినిమా విడుదల**

**టూత్‌బ్రష్ కోసం కొడుకుపై తండ్రి పోలీస్ ఫిర్యాదు**


**తండ్రి-కొడుకు మధ్య భావోద్వేగాలే కథకు ప్రధాన బలం**

**ట్రైలర్‌లో హాస్యం, ఎమోషన్‌కు సమాన ప్రాధాన్యం**

**ప్రధాన పాత్రల్లో సుధాకర్ రెడ్డి, మురళీధర్ గౌడ్**

**ఈ చిత్రానికి దర్శకత్వం వహించిన ఉదయ్ చౌహాన్**

అక్కినేని నాగార్జున చేతుల మీదుగా 'పళ్ల బురుసు' సినిమా ట్రైలర్ విడుదలైంది. ఉదయ్ చౌహాన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో సుధాకర్ రెడ్డి, మురళీధర్ గౌడ్ ప్రధాన పాత్రలు పోషించారు. ఆగస్టు 14న సినిమా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.'పళ్ల బురుసు' ట్రైలర్‌ను విడుదల చేసిన నాగార్జున.. ఇది కేవలం వినోదాత్మక చిత్రం మాత్రమే కాదని, ప్రతి కుటుంబానికి దగ్గరగా ఉండే భావోద్వేగాలను చూపించే సినిమా అని సోషల్ మీడియాలో పేర్కొన్నారు. ఆగస్టు 14 నుంచి థియేటర్లలో తప్పకుండా చూడాలని ప్రేక్షకులను కోరారు.ట్రైలర్ ఆరంభం నుంచే ఆసక్తిని పెంచుతోంది. తన కొడుకు టూత్‌బ్రష్ కొనివ్వలేదంటూ ఓ వృద్ధుడు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేస్తాడు. చిన్న విషయానికి పోలీస్ కేసా అంటూ అక్కడున్న వాళ్లంతా ఆశ్చర్యపోతారు. అయితే కథ ముందుకు సాగేకొద్దీ తండ్రి మనసులోని బాధ బయటపడుతుంది. కొడుకుతో పెరిగిన దూరం, తన మాట వినిపించాలనే తండ్రి తపనను దర్శకుడు భావోద్వేగంగా చూపించాడు.'పళ్ల బురుసు' ట్రైలర్‌లో మరో సన్నివేశం మరింత ఆసక్తి కలిగిస్తుంది. కథానాయకుడు తన సమాధిని తానే తవ్వుకుంటూ కనిపిస్తాడు. ఆ సన్నివేశం వెనుక ఉన్న కారణం ఏంటన్న ఆసక్తిని ట్రైలర్ పెంచింది. హాస్యాన్ని, భావోద్వేగాలను సమంగా మేళవిస్తూ కుటుంబ బంధాల్లో వస్తున్న మార్పులను సినిమా చూపించబోతోందనే సంకేతాలు కనిపిస్తున్నాయి. అన్నపూర్ణ స్టూడియోస్, ఎపిక్ స్టూడియోస్ సంయుక్తంగా ఈ 'పళ్ల బురుసు' చిత్రాన్ని నిర్మించాయి. గోమతి, ప్రజ్వల్ యాద్మ, సుజాత కీలక పాత్రలు పోషించారు. పవన్ సీహెచ్ సంగీతం అందించగా, వినోద్ కె. బంగారి సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వహించారు.



# సీఎం విజయ్ విడాకుల వ్యవహారంలో ఊహించని ట్విస్ట్... పిటిషన్ వెనక్కి తీసుకున్న భార్య సంగీత



తమిళనాడు ముఖ్యమంత్రి, టీవీకే అధినేత విజయ్ వ్యక్తిగత జీవితంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆయన భార్య సంగీత తాను దాఖలు చేసిన విడాకుల పిటిషన్‌ను వెనక్కి తీసుకున్నారు. దీంతో గత కొన్ని నెలలుగా చర్చనీయాంశంగా మారిన ఈ వ్యవహారానికి తాత్కాలికంగా తెరపడింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో చెంగల్పట్టు కోర్టును ఆశ్రయించిన సంగీత, తమ దాంపత్య బంధాన్ని రద్దు చేయాలని కోరారు. ఇద్దరి మధ్య విభేదాలు సర్దుబాటు అయ్యే పరిస్థితి లేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. భరణం ఇవ్వాలని, చెన్నైలోని నీలంకరై నివాసంలో ఉండేందుకు అనుమతి కల్పించాలని కూడా విజ్ఞప్తి చేశారు.విడాకుల కేసు విచారణ ఈ ఏడాది పలుసార్లు వాయిదా పడింది. గత నెల జరిగిన విచారణకు విజయ్, సంగీత ఇద్దరూ హాజరుకాలేదు. వారి తరఫు న్యాయవాదులు మాత్రమే కోర్టుకు హాజరై వ్యక్తిగత కారణాలతో రాలేకపోయినట్లు తెలిపారు. అనంతరం విచారణను ఆగస్టు 7కు వాయిదా వేశారు.తాజా విచారణ సందర్భంగా సంగీత తన విడాకుల పిటిషన్‌ను ఉపసంహరించుకున్నారు. ఆమె నిర్ణయానికి గల కారణాలపై మాత్రం ఎలాంటి అధికారిక సమాచారం వెల్లడికాలేదు.సంగీత వాంగ్మూలాన్ని నమోదు చేసుకున్న కోర్టు, పిటిషన్‌ను ఉపసంహరించుకోవడానికి అనుమతి ఇచ్చింది. ఈ కేసును "విత్‌డ్రాన్"గా పరిగణిస్తూ మూసివేస్తున్నట్లు (డిస్పోజ్) ప్రకటించింది. సంగీత నిర్ణయంపై విజయ్ తరఫు న్యాయవాది ఎలాంటి అభ్యంతరం చెప్పలేదు. భవిష్యత్తులో అవసరమైతే మళ్లీ కొత్త పిటిషన్ దాఖలు చేసుకునేందుకు సంగీతకు కోర్టు స్వేచ్ఛనిచ్చింది.1999లో విజయ్, సంగీత వివాహం జరిగింది. ఈ దంపతులకు ఇద్దరు సంతానం ఉన్నారు. ఇటీవల విజయ్ రాజకీయాల్లో పూర్తిస్థాయిలో చురుగ్గా మారిన తర్వాత ఆయన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన వార్తలు తరచూ చర్చకు వచ్చాయి.ఈ ఏడాది ఫిబ్రవరిలో సంగీత విడాకుల కోసం కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. తన భర్త విజయ్‌కు మరో నటితో వివాహేతర సంబంధం ఉందని, ఈ విషయం 2021లోనే తనకు తెలిసిందని ఆమె తన పిటిషన్‌లో ఆరోపించారు. సంబంధం మానుకుంటానని హామీ ఇచ్చి కూడా విజయ్ దానిని కొనసాగించారని, తనను సామాజికంగా, వృత్తిపరంగా దూరం పెట్టారని పేర్కొన్నారు.అంతేకాకుండా, సదరు నటితో కలిసి దిగిన ఫోటోలను సోషల్ మీడియాలో పంచుకోవడం, తనపై ఆర్థిక ఆంక్షలు విధించడం, రాకపోకలపై పరిమితులు పెట్టడం వంటి చర్యలతో తనను, తమ ఇద్దరు పిల్లలను (జాసన్ సంజయ్, దివ్య సాషా) తీవ్ర మానసిక క్షోభకు గురిచేశారని సంగీత ఆరోపించారు. తమ వివాహ బంధం కోలుకోలేని విధంగా దెబ్బతిన్నదని అప్పట్లో ఆమె పేర్కొన్నారు. ఇప్పుడు ఆ సంచలన ఆరోపణల కేసును ఆమె ఉపసంహరించుకోవడం తమిళ రాజకీయ, సినీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.



## ఉదయనిధిని విజయ్ అరెస్ట్ చేయిస్తారని కలలో కూడా ఊహించలేదు: విశాల్

**రాజకీయ నాయకులు మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలన్న విశాల్**

**కాలేజీలో విజయ్ తన సీనియర్, ఉదయనిధి తన బ్యాచ్‌మేట్ అని వెల్లడి**

**ఉదయనిధి అరెస్ట్ పొలిటికల్ గేమ్ లో భాగమేనని వ్యాఖ్య**

రాజకీయ నాయకులు బహిరంగ వేదికలపై మాట్లాడేటప్పుడు అత్యంత జాగ్రత్తగా ఉండాలని ప్రముఖ సినీ నటుడు విశాల్ సూచించారు. ఆయన దర్శకత్వం వహించి, కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'మకుటం' (తమిళంలో 'మగుడం') సినిమా ప్రచారానికి సంబంధించిన ఇంటర్వ్యూలో డీఎంకే నేత ఉదయనిధి స్టాలిన్ అరెస్ట్, నటి త్రిషపై ఆయన చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై స్పందించారు. సభలలో మాట్లాడే ముందు సిద్ధం చేసుకున్న ప్రసంగాలు అయితే ఎలాంటి ఇబ్బందులు రావని, అప్పటికప్పుడు మాట్లాడే సమయంలోనే పొరపాట్లు దొర్లుతాయని విశాల్ అభిప్రాయపడ్డారు. "లయోలా కాలేజీలో నా సీనియర్ (విజయ్), నా బ్యాచ్‌మేట్ (ఉదయనిధి) ని ఇలా ఒకరోజు అరెస్ట్ చేయిస్తారని కలలో కూడా ఊహించలేదు. ప్రస్తుతం విజయ్ రాజకీయాల్లో ఉన్నారు, ఇదంతా పొలిటికల్ గేమ్‌లో భాగమే" అని విశాల్ వ్యాఖ్యానించారు. మరోవైపు, తమిళనాడు రాజకీయాల్లో విశాల్ ఎంట్రీపై కూడా ఊహాగానాలు జోరందుకున్నాయి.